జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శనివారం 16 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 102 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

- కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో మైనార్టీశాఖ పనితీరు
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పక్కన పెట్టిన యంత్రాంగం
- బాల్కొండలో కాంగ్రెస్ నేత ఇంట్లో స్టాక్ పాయింట్
- హైకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా అధికారుల తీరు



# కుట్టుమిషిన్ల పంపిణీలో విడ్డూరం

**నిజామాబాద్**

ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యే విధంగా నిజామాబాద్ జిల్లా అధికార యంత్రాంగం పని చేస్తోంది. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ సూత్రాలు వంటివేవి వాళ్లకు పట్టడం లేదు. పోలీసులు, రెవెన్యూ అధికారులతో తోడుగా తాజాగా మైనార్టీ సంక్షేమ శాఖ సైతం అదే తీరులో పయనం అవుతోంది. ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పాలకుల ఆదేశాలతో వక్రమార్గంలో పని తీరు కొనసాగుతోంది. ఉపాధి కల్పనలో భాగంగా మహిళలకు కుట్టు మిషిన్ల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించింది.

వీటి పంపిణీకి ఏర్పాట్లు జరుగుతుండగా విడ్డూరకరమైన విషయం వెలుగు చూసింది. నియోజకవర్గాలకు తరలించాల్సిన కుట్టు మిషిన్లను కాంగ్రెస్ నియోజకవర్గ నేతల ఆదేశాలతో సర్దుబాటు చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్టాక్ పాయింట్‌ను నిర్ణయించారు. బోధన్, నిజామాబాద్ రూరల్‌లో ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే కుట్టు మిషిన్లను పంపిణీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్‌లో వింత పరిస్థితి దాపురించింది. నిజామాబాద్ అర్బన్‌లో క్యాంప్ కార్యాలయం కాకుండా ఓ కాంగ్రెస్ నేత ఆదేశంలో ఎన్ఏసి(న్యాక్) బిల్డింగ్‌కు తరలించారు. ఆర్మూర్‌లోనూ ఎమ్మెల్యేకు సంబంధం లేకుండా లోకల్ లీడర్లు చెప్పిన ఉర్దూ ఘర్ కమ్ షాదీ ఖానాకు పంపించారు.

**బాల్కొండలో విడ్డూరం..**

బాల్కొండ నియోజకవర్గంలో మరింత విడ్డూరంగా మారింది. ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్‌లో కనీసం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లో కుట్టు మిషిన్లకు స్టాక్ పాయింట్‌ను నిర్ణయించారు. కానీ ఇక్కడ మాత్రం ఓ కాంగ్రెస్ నేత ఇంటినే స్టాక్ పాయింట్‌గా చూయించారు. నిత్యం పొద్దున లేచిన దగ్గరి నుంచి పొద్దు పోయే దాకా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు నోట నీతి సూక్తులు వస్తుంటాయి మాటలేమో కోటలు దాటేలా ఉంటుండగా చేతలు మాత్రం వక్రమార్గాన్ని అనుసరిస్తున్నాయి. కుట్టు మిషిన్ల పంపిణీని స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే జరగాలి. కానీ అనధికారిక వ్యక్తులు, కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే చేపట్టేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుండటం విడ్డూరంగా మారింది. బాల్కొండ మరింత ఘోరంగా పరిస్థితి దాపురించింది. ప్రజానిలయం పేరుతో నివాసాన్ని ఏర్పాటు చేసుకున్న నేత ఇంటిని స్టాక్ పాయింట్‌గా నిర్ణయించడం వివాదాస్పదంగా మారింది. సదరు నేత ఇంటిలో 151 కుట్టు మిషిన్లు ఉన్నాయి. ఎలాంటి ప్రొటోకాల్ లేదు. ఎన్నికల్లో జనాలే ఓడగొట్టారు. అయినప్పటికీ అధికార దర్పాన్ని వక్రమార్గంలో అనుభవించేందుకు పావులు కదుపుతుండటం చర్చనీయాంశం అవుతోంది.

**హైకోర్టు తీర్పుకు భిన్నంగా...**

గతంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ విషయంలో తహశీల్దార్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కాంగ్రెస్ నేతలు చెప్పినట్లుగా అనధికారిక వ్యక్తులతో చెక్కుల పంపిణీ తలపెట్టారు. ప్రజలు తిరస్కరించిన వ్యక్తులకు అందలం ఎక్కించి సపర్యాలు చేశారు. కార్పొరేషన్ ఛైర్మన్‌లు, చోటామోటా పదవుల్లో కొనసాగుతున్న నేతలతో ఆడబిడ్డలకు ఆర్థిక సాయం అందించే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందించారు. వాస్తవానికి ఇదంతా స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే జరగాలి. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని తుంగలో తొక్కి నిబంధనలకు వ్యతిరేకంగా చెక్కుల పంపిణీ జరిగింది. ఈ విషయంపై బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గత ఏడాదిలో హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో అనుకూలంగా తీర్పు వచ్చింది. ఎమ్మెల్యే ఆదేశాలతో... ఎమ్మెల్యే చేతుల మీదుగానే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేపట్టాలని హైకోర్టు స్పష్టంగా పేర్కొంది. లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే ప్రాధాన్యతను హైకోర్టు గుర్తించింది. అచ్చంగా అలాంటి న్యాయపరమైన రక్షణలు, అనుకూలతలు కుట్టు మిషిన్ల పంపిణీకి వర్తిస్తాయి. కానీ వీటిని అధికార యంత్రాంగం పట్టించుకోకుండా బడా నేతల మాటలకే విలువనిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు.

# కామారెడ్డి మండలంలో రైతుల గోడు



కామారెడ్డి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడ్ల పంటను కోసి నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎఫ్‌సీఐ కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల కుప్పలు పేరుకుపోయి ఉండగా, సరైన సమయంలో కాంటాలు జరగకపోవడం రైతులకు తీవ్ర మనోవేదన కలిగిస్తోంది. రైతులు అప్పులు చేసి, రాత్రింబవళ్లు శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినా రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని అనేక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఎండలోనూ, వర్షంలోనూ తమ వడ్ల కుప్పల వద్దే కాపలా కాస్తున్నారు. ఇదిలా ఉండగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసే సమయంలో కొంతమంది లారీ డ్రైవర్లు రైతులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# కంపు కొడుతుంది పట్టించుకోరా?

- వ్యర్థ పదార్థాలతో దుర్గంధం
- చినుకు పడితే చిత్తడే
- నూతన మూత్రశాలలు ఏర్పాటు చేయాలి

# లింగంపేట్, పిట్లం పోలీసుల దాడుల్లో జూదరుల అరెస్ట్

నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాల స్వాధీనం

జూదం ఆడే వారిపై కఠిన చర్యలు తప్పవు

– జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి మే 15. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరంగా దాడులు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలు మరియు నగదు రూ.2,590 స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో తిమ్మానగర్ కల్లు కాంపౌండ్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్వహించిన దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5,350 నగదు మరియు 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రెండు ఘటనలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ జూదం అనే వ్యసనానికి బానిసైతే వ్యక్తులు అప్పుల పాలై, కుటుంబాల్లో ఆర్థిక మరియు మానసిక సమస్యలు తలెత్తి, కొన్నిసార్లు ఆత్మహత్యలకు కూడా దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. జూదం కుటుంబాల్లో అశాంతిని కలిగిస్తుందని, యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించి ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జూదం ఆడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# మిత్రుడి మృతితో విషాదంలో మునిగిన స్నేహితులు

అంత్యక్రియలకు రూ.45 వేల ఆర్థిక సహాయం అందజేసిన 2005-06 బ్యాచ్ విద్యార్థులు

75 కిలోల బియ్యం, మజ్జిగ ప్యాకెట్లు, కిరాణా సామాగ్రి పంపిణీ

"స్నేహం అంటే కష్టసమయంలో అండగా నిలవడమే" అంటూ భావోద్వేగానికి లోనైన మిత్రబృందం



**సదాశివనగర్, మే 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో మానవత్వాన్ని చాటే హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. చిన్ననాటి నుండి కలిసి చదువుకుని, కలిసి పెరిగి, జీవితంలో ఎన్నో మధుర జ్ఞాపకాలను పంచుకున్న తమ ప్రాణ స్నేహితుడు పిప్పిరి రాకేష్. అకాల మరణం చెందడంతో అతని మిత్రబృందం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. స్నేహితుడి కుటుంబం దుఃఖంలో ఉన్న సమయంలో వారికి అండగా నిలుస్తూ 2005-06 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహ బంధాన్ని మరోసారి నిరూపించారు.

కొంతకాలంగా నడుము నొప్పితో బాధపడుతున్న పిప్పిరి రాకేష్ అనారోగ్య పరిస్థితుల మధ్య కన్నుమూయడం గ్రామ ప్రజలను కలచివేసింది. రాకేష్ మరణ వార్త తెలిసిన వెంటనే చిన్ననాటి స్నేహితులందరూ ఒక్కచోట చేరి అతని కుటుంబానికి తక్షణ సహాయం అందించాలనే నిర్ణయం తీసుకున్నారు. అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.45 వేల నగదు సహాయం అందించడంతో పాటు 75 కిలోల బియ్యం, మజ్జిగ ప్యాకెట్లు, కిరాణా సామాగ్రి అందజేశారు. స్నేహితుడి కుటుంబం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించారని తెలిపారు. చిన్నప్పటి నుండి కలిసి చదువుకున్న మిత్రుడు ఈరోజు మన మధ్య లేకపోవడం తట్టుకోలేని విషయం. జీవితంలో ఎంత దూరం వెళ్లినా చిన్ననాటి స్నేహాలు ఎప్పటికీ చెరిగిపోవు. కష్టసమయంలో ఒకరికి ఒకరం అండగా నిలవడం నిజమైన స్నేహానికి నిదర్శనం" అంటూ మిత్రబృందం భావోద్వేగానికి లోనైంది.గ్రామస్తులు కూడా విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు. నేటి కాలంలో స్నేహాలు స్వార్థపూరితంగా మారుతున్నాయని భావించే సమయంలో ఈ యువకులు చూపించిన మానవత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా రాకేష్ కుటుంబానికి ధైర్యం చెప్పి మానసికంగా తోడుగా నిలవడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దీకొండ శ్రీధర్, విద్యాసాగర్, నవీన్, రెడ్డి, నరేందర్, రాజుకుమార్, సుధాకర్, షరీఫ్, శ్రీమాన్ శ్రీనివాస్, తెనుగు స్వామి, సాగర్ రెడ్డి, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో దివ్యాంగులకు సహాయక ఉపకరణాల పంపిణీ



**గాంధారి, మే 15 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాలను శుక్రవారం పంపిణీ చేశారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్)లో జిల్లాలోని అన్ని మండలాల దివ్యాంగుల కోసం నిర్వహించిన నిర్ధారణ శిబిరంలో ఎంపికైన లబ్ధిదారులకు ఈ ఉపకరణాలను అందజేశారు.సర్వ శిక్ష అభియాన్ మరియు ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిర్ధారణ శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. వీరికి అవసరాల మేరకు వీల్ చైర్లు, ట్రైసైకిళ్లు, వాకర్లు, వాయిస్ రికార్డర్లు, బ్రెయిలీ కిట్లు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ దివ్యాంగులైన పిల్లలు అందించిన ఉపకరణాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా సహకరించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సర్వ శిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారి వేణుశర్మ పాల్గొన్నారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉపకరణాల పంపిణీ చేపట్టగా, ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, విజయ్, రిసోర్స్ పర్సన్ సాయన్న దివ్యాంగులైన పిల్లలకు సహకారం అందించారు.

## కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం..



**రుద్రూర్, మే 15 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో గల కేజీబీవి పాఠశాల ఽ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ఎంపీసీ (40 సీట్లు), బిపిసి (40 సీట్ల) కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి బి.శ్యామల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం ( గత విద్యా సంవత్సరం) లో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. విద్యార్థినులు దరఖాస్తు ఫారాలను పాఠశాలలో సమర్పించాలని తెలియజేశారు.

## రాంపూర్‌గ్రామంలోఘనంగాబారెడుపోచమ్మపండగ



**కోటగిరి, మే 15, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలం లోని రాంపూర్ గ్రామంలో బారెడు పోచమ్మ పండగ శుక్రవారం రోజు స్థానిక సర్పంచ్ శాంకి భాయి శంకర్, తాటికొండ సురేష్ గౌడ్, వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు బోనం ఎత్తుకొని భార్యల పోచమ్మ గుడి వరకు తీసుకువెళ్లి ఆలయం ముందు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ముక్కులను తీర్చుకున్నామని గ్రామస్తులు తెలిపారు ఈ పండగను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు బ్యాంకర్ల ఇబ్బందులు



**సదాశివనగర్, మే 15 (ప్రజాజ్యోతి)** ఎస్సీ కార్పొరేషన్ లోన్ల కొరకు అప్లికేషన్ చేసుకున్నటువంటి అభ్యర్థులకు సిబిల్ లేదని కారణంగా బ్యాంకర్లు లబ్ధిదారులకు సబ్సిడీ లోన్ ఇవ్వమని కరాకండిగా మొండికేస్తున్నారు ఈ సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్. ను కలిసి కామారెడ్డి జిల్లాలోని మండల కేంద్రాల్లో బ్యాంకర్లు లబ్ధిదారుల తో ఇంటర్వ్యూ చేసి సంబంధిత వ్యక్తుల బ్యాంక్ అకౌంట్ సిబిల్ చెక్ చేసి సిబిల్ లేని కారణంగా సబ్సిడీ లోన్ ఇవ్వమని కరాకండిగా మొండి చేస్తున్నారని సబ్సిడీ పోను మిగతా లోను డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేస్తామని బతిమాలిన బ్యాంకర్లు ఒప్పుకోకపోవడంతో ఎస్సీ కార్పొరేషన్ లోన్ కు అప్లికేషన్ చేసుకున్న లబ్ధిదారులు సబ్సిడీ లోన్ రాదని జంకుతున్నారు. కావున ఈ విషయం పట్ల మాజీ ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ తో కలిసి చర్చించినట్లు తెలిపారు అప్లికేషన్ పెట్టుకున్న అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా బ్యాంకర్ల తో మాట్లాడి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకర్లు ఇబ్బంది పెట్టకుండా లోన్ ఇచ్చే విధంగా ఆదేశించాలని కోరినట్టు తెలిపారు.

## కేజీబీవి పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎస్.ఓ సుంకరి సంధ్య.

**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్ కోసం బాలికల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ ఎస్.ఓ సుంకరి సంధ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో 40 మంది బాలికలు, ఏడవ తరగతిలో 20 మంది బాలికలకు అవకాశం ఉన్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే బాలికలు తమ బోనఫైడ్, ఆధార్ కార్డ్ జిరాక్స్ ల తో పాటు ఫోటో తీసుకొని ఏర్గట్ల కేజీబీవీ పాఠశాలలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## 30 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన పది లక్షలతో డ్రైనేజీ నిర్మాణం ప్రారంభించిన గ్రామపంచాయతీ పాలకవర్గం



**సిరికొండ ( ప్రజా జ్యోతి )**మే 15 సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో మైసమ్మ గల్లీ వీధిలో గత 30 సంవత్సరాల నుండి డ్రైనేజీ సమస్య ఉండడం వల్ల గల్లీలో దోమలు దుర్వాసన పిల్లలు పెద్దలకు ఆరోగ్య సమస్యలు రావడం జరుగుతుంది స్పందించి గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్ మాట్లాడుతూ మైసమ్మ గల్లీలో గత 30 సంవత్సరాలు సమస్య ఉంది కాబట్టి గ్రామపంచాయతీ పాలకవర్గంతీర్మానంతో 10 లక్షల విలువైన సీసీ డ్రైనేజ్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి వార్డు సభ్యులు అఖిల్, హేమంత్, మౌనిక ప్రశాంత్, మైసమ్మ గల్లి కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు



**కామారెడ్డి ప్రతినిధి మే 15. (ప్రజాజ్యోతి)** అత్యవసర పరిస్థితులు, విపత్తు సందర్భాల్లో జిల్లా స్థాయి సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం, స్పందన వ్యవస్థలను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కోసం రాష్ట్రస్థాయి టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్ నిర్వహించింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఐడీఓసీసీ కలెక్టరేట్, కామారెడ్డి నుండి ఆన్‌లైన్ విధానంలో ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంది. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆన్‌లైన్ ద్వారా టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లో పాల్గొని జిల్లా సన్నద్ధత చర్యలను సమీక్షించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో శాఖల పాత్రలు, బాధ్యతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శాఖల మధ్య సమన్వయం, విపత్తు స్పందన వ్యవస్థలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర సన్నద్ధత, సహజ, మానవసృష్టి విపత్తుల సమయంలో తక్షణ స్పందనపై ప్రధానంగా దృష్టి సారించారు. అధికారులు వివిధ అత్యవసర పరిస్థితులను ఊహించి, వాటికి అనుగుణంగా స్పందన వ్యూహాలపై చర్చించి జిల్లాలో సమర్థవంతమైన విపత్తు నిర్వహణకు చర్యలను సమీక్షించారు. ఇలాంటి టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితులు, విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి సన్నద్ధతను పెంపొందించడంలో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు.

## బాన్సువాడలో నూతన ఆర్డిఓ నివాసం, క్యాంపు కార్యాలయం ప్రారంభం



**కామారెడ్డి ప్రతినిధి మే 15. (ప్రజాజ్యోతి)** ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో బాన్సువాడలో నూతనంగా నిర్మించిన ఆర్‌డీఓ/సబ్ కలెక్టర్ నివాసం,క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని సూచించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, బాన్సువాడ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దేందుకు ఈ నూతన క్యాంపు కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, జగిత్యాల అదనపు కలెక్టర్ రాజా గౌడ్, బాన్సువాడ ఆర్‌డీఓ ఎడ్ల రవీందర్ రెడ్డి, బోధన్ ఆర్‌డీఓ, ఏఎంసీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 24 సంవత్సరాల క్రితం తప్పిపోయిన వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



**కామారెడ్డి ప్రతినిధి మే 15. (ప్రజాజ్యోతి)** మానవత్వానికి నిదర్శనంగా కామారెడ్డి టౌన్ పోలీసులు మతిస్థిమితం కోల్పోయి 24 సంవత్సరాల క్రితం కుటుంబ సభ్యుల నుంచి దూరమైన ఓ వృద్ధుడిని గుర్తించి, అతని కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.

జోగులాంబ గద్వాల్ జిల్లా, పుటన్‌పల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ (65) మతిస్థిమితం సరిగా లేకపోవడంతో సుమారు 24 సంవత్సరాల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి కుటుంబ సభ్యులకు కనిపించకుండా పోయాడు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ వచ్చారు. గురువారం రాత్రి సాధారణ తనిఖీల్లో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ అశోక్ మరియు హోంగార్డ్ రవి కామారెడ్డి పట్టణంలో సత్యనారాయణను గుర్తించి, అతని వద్ద నుంచి పూర్తి వివరాలను సేకరించారు. అనంతరం ఆ సమాచారాన్ని కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు అందజేశారు. కామారెడ్డి పోలీసులు వెంటనే జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసులను సంప్రదించగా, వారు పుటన్‌పల్లి గ్రామంలో విచారణ జరిపి, సత్యనారాయణ నిజంగానే 24 సంవత్సరాల క్రితం తప్పిపోయిన వ్యక్తేనని నిర్ధారించారు. అనంతరం ఆయన కుమారులు శివశంకర్ మరియు జ్ఞానచారి (గణేష్)ను కామారెడ్డికి పంపించారు.

శుక్రవారం ఉదయం కామారెడ్డి టౌన్ సీఐ నరహరి సమక్షంలో సత్యనారాయణను ఆయన కుమారులకు అప్పగించారు. తండ్రిని ఎన్నో ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్న కుమారులు భావోద్వేగానికి గురై పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవలో కీలక పాత్ర పోషించిన పోలీస్ కానిస్టేబుల్ అశోక్, హోంగార్డ్ రవి,పీసీ కమలాకర్ రెడ్డిని, పట్టణ సీఐ నరహరిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రజల పట్ల సేవాభావంతో, మానవత్వంతో స్పందిస్తూ కామారెడ్డి పోలీసులు మరోసారి ఆదర్శంగా నిలిచారు.

# చెరువు మట్టి పంటలకు పుష్టి

చెరువు మట్టితో అధిక దిగుబడికి అవకాశం
ఉపాధి కూలీలతో పంటపొలాలకు
ఆసక్తి చూపుతున్న రైతులు
ట్రాక్టర్లు తో తరలిస్తున్న రైతులు
పూడిక మట్టితో భూసారం పెరుగుదల
తద్వారా తక్కువ నీటి వినియోగం
భూమికి సరిపోయే పోషకాలు పుష్టిగా లభిస్తాయి
ఏవో భాను శ్రీ

**రామారెడ్డి మే 15 (ప్రజా జ్యోతి)** చెరువు మట్టితో అనేక ప్రయోజనాలు ఉన్నాయి నెలలు తేమశాతం పెరగడమే కాకుండా భూసారం పెరిగి వేసిన పంటకు తడి ఎక్కువ రోజులు నిలుస్తుంది. తద్వారా నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. చెరువు మట్టితో భూసారం పెరిగి పండించే ప్రతి పంట అధిక దిగుబడి వస్తుంది.రసాయన ఎరువులు వినియోగం తగ్గుతుంది. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది.చెరువులో మట్టి తవ్వే కూలీలకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టింది. కూలీలు తవ్విన మట్టిని రైతులకు ఉచితంగా అందిస్తుంది. దీంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా తమ భూముల్లోకి తరలిస్తున్నారు. భూసారం పెరగడానికి రసాయన ఎరువులు వాడే బదులు చెరువు మట్టిని వాడితే మంచి ఫలితాలు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పంటల సాగులో మేళకువలు పాటిస్తే పెట్టుబడి తగ్గడమే కాకుండా పంట దిగుబడి పెంచుకోవచ్చు. ఇందులో భాగంగా చెరువు మట్టిని వాడితే ఆశించిన మేరకు రాబడి సాధించవచ్చు ఈ మధ్యకాలంలో ఉపాధి హామీ పనులు భాగంగా ఎక్కువ చెరువు మట్టిని తవ్వడానికి కూలీలకు పని కల్పిస్తున్నారు. తవ్విన మట్టిని రైతులు పొలాల్లో పోసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. చెరువులో మూడు అడుగుల లోతు వరకు మాత్రమే మట్టిని తోడాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.



### చెరువు మట్టితో భూసారం పెంపు

చెరువు మట్టిని పొలాల్లో వేసుకొని కలియ దున్నితే భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంది. చెరువు మట్టిలో నత్రజని, పొటాష్ ,భాస్వరం ,జింకు, బొరాన్ ,సేంద్రియ కార్బన్, సూక్ష్మ పోషకాలు పెరిగి అదేక దిగుబడి వస్తుంది. సేంద్రియ కార్బన్ ఎక్కువగా ఉంటే మినర్లైజేషన్ ఎక్కువగా జరిగి మొక్కల పెరుగుదలపై ప్రభావం చూపుతుంది తేమ నింపుకునే శక్తిని పెంచుతుంది. నీటి వినియోగం సామర్థ్యం కూడా పెరుగుతుంది. మట్టిని పొలాలలో ఎకరానికి 20 నుండి 25 ట్రాక్టర్ల చెరువు మట్టిని వేసుకోవాలి. ఆఖరి దుక్కిలో కలియ దున్నితే మంచి పంట చేతికి వస్తుంది.

### చెరువు మట్టి వల్ల ఎన్నో ప్రయోజనాలు

చెరువు మట్టిని ఒకసారి వాడితే సుమారు ఐదేళ్ల వరకు పంట పొలానికి పోషకాలు అందుతాయి. మట్టిని పంట పొలంలో వేసుకోవడం వలన పొలాన్ని ఆమ్లా క్షార గుణాలతో తటస్థంగా మార్చుకోవచ్చు.నేల లవణాల గాఢత తగ్గుతుంది సూక్ష్మ, స్థూల పోషకాలు స్థాయిలు పెరుగుతాయి. ముఖ్యంగా చెరువు మట్టిలో ఆలుగ వలన నత్రజని స్థాయి పెరిగి దిగుబడి పెరుగుతుంది. నెల గుల్ల భారీ నీటిపారుదల పెరుగుతుంది. ఈ మట్టితో పోషకాలను పెంచుతాయి ఎరువుల వాడడం చాలా తగ్గుతుంది.అన్ని రకాల పోషకాలను అందించి దీర్ఘకాలికంగా పంటపొలం ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. మొక్కలు ఆరోగ్యంగా ఎత్తుగా పెరుగుతాయి.కిలో చెరువు మట్టిలో ఉండే పోషకాలు నత్రజని, పొటాష్, భాస్వరం, వంటి సూక్ష్మ జీవులు ఉంటాయి.

### వుడిక మట్టితో భూగర్భ జలాలు పెంపు

కుడిక మట్టిని పంట పొలాలకు తరలిస్తుండడంతో చెరువుల లోతు పెరుగుతుంది. దీంతో నీటి నిలువ సామర్థ్యం పెరిగి తద్వారా బుగర్భ జలాలు పెరుగుతున్నాయి. మరోవైపు రైతులకు ఎరువుల ఖర్చు తగ్గడంతో ఆదాయం పెరుగుతుంది. ఇంతకు ముందు నీరంతా వాగుల ద్వారా నీరు వృధాగా పోయేది ఇప్పుడు ఉపాధి పథకం కింద ప్రభుత్వం మట్టిని తవ్వి ఉచితంగా అందిస్తుండడంతో రైతు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### చెరువు మట్టితో అధిక దిగుబడి

చెరువు మట్టిని పంట క్షేత్రాలలో వాడడం వలన పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంది.కూరగాయల సాగుకు రైతులు ఎక్కువగా రసాయనిక ఎరువులు వాడుతున్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వలన పెట్టుబడి పెరగడమే కాకుండా మానవ ఆరోగ్యానికి దెబ్బతిస్తాయి. రైతులు చెరువు మట్టిని వాడడం వలన వేల రకాల పోషకాలు అంది దీర్ఘకాలికంగా పొలం ఆరోగ్యంగా ఉంటుంది. అని ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్ సూచించడం జరిగింది.

# కామారెడ్డి మండలంలో రైతుల గోడు

వడ్లు కోసి నెలలు గడిచినా కొనుగోళ్లు పూర్తి కాదు
లారీ డ్రైవర్ల అదనపు డబ్బుల డిమాండ్‌తో రైతుల ఆవేదన

**కామారెడ్డి రూరల్ మే 15 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడ్ల పంటను కోసి నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎఫ్‌సీఐ కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల కుప్పలు పేరుకుపోయి ఉండగా, సరైన సమయంలో కాంటాలు జరగకపోవడం రైతులకు తీవ్ర మనోవేదన కలిగిస్తోంది. రైతులు అప్పులు చేసి, రాత్రింబవళ్లు శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినా రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని అనేక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో రైతులు ఎండలోనూ, వర్షంలోనూ తమ వడ్ల కుప్పల వద్దే కాపలా కాస్తున్నారు. ఇదిలా ఉండగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసే సమయంలో కొంతమంది లారీ డ్రైవర్లు రైతులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. “సంచికి ఒక రూపాయి ఇస్తేనే లారీలో వేస్తాం” అంటూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు, కూలీ ఖర్చులు,



ఎరువుల ధరలు, రవాణా ఖర్చులతో ఆర్థికంగా నలిగిపోయిన రైతులపై ఈ అదనపు భారం మరింత భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా లారీలు లేకపోవడం, కాంటాల ఆలస్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ధాన్యం తరలింపు ప్రక్రియ పూర్తిగా మందగించిందని రైతులు చెబుతున్నారు. కొన్ని కేంద్రాల్లో వడ్ల కుప్పలు భారీగా పేరుకుపోయి ఉండటంతో వర్షం పడితే పంట తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తేమ కారణంగా ధాన్యం రంగు మారుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. “వడ్లు కోసి నెలలు గడిచినా ఇంకా కాంటా కాలేదు. ధాన్యం అమ్ముడుపోక అప్పులు తీర్చలేకపోతున్నాం. బ్యాంకులు, అప్పులిచ్చిన వ్యక్తులు డబ్బులు అడుగుతున్నారు. ఇంట్లో కుటుంబ పోషణ కూడా కష్టంగా మారింది” అంటూ రైతులు తమ గోడును వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే రాత్రులు గడుపుతూ ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు.

రైతుల బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతు సంఘాల నాయకులు, గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అదనపు లారీలు ఏర్పాటు చేసి, కాంటాలు వేగవంతం చేసి, రైతుల వద్ద నుంచి ఎలాంటి అదనపు డబ్బులు వసూలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే ప్రతి రైతు ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి చెల్లింపులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని కామారెడ్డి మండలంలోని అన్ని ఎఫ్‌సీఐ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు హెచ్చరిస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రైతులు స్పష్టం చేస్తున్నారు.

# కంపు కొడుతుంది పట్టించుకోరా.

వ్యర్థ పదార్థాలతో దుర్గంధం
చినుకు పడితే చిత్తడే
నూతన మూత్రశాలలు ఏర్పాటు చేయాలి

**రామారెడ్డి, మే15 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం లో సాయంత్రం మటన్ మార్కెట్, డైలీ చికెన్ మార్కెట్, ప్రతి వారం మార్కెట్, రోజు చేపల విక్రయాలు గత కొన్ని సంవత్సరాల నుండి అనుమతులు ఇవ్వడంతో ప్రతి బుధవారం సంత జరిగిన తర్వాత అదేవిధంగా ప్రతిరోజు చుట్టుపక్కల విక్రయించే చికెన్, మటన్ , చేపల వ్యర్థాలను సమీప బస్టాండ్ ప్రాంగణంలో పడేస్తున్నారని ఆరోపణలు అదేవిధంగా బస్టాండ్ వెనకాల అనేక వ్యర్థ పదార్థాలతో కూడిన వైనం అంతేకాకుండా బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న మూత్ర విసర్జన శాలలు శిథిలావస్థలో ఉండడం, తద్వారా బస్టాండ్ ప్రాంగణంలోని ప్రజలు బార్బర్ షాప్ ల పక్కన మూత్ర విసర్జన లు చేయడం వలన తీవ్ర కంపు కొడుతున్న వైనం. ఈ యొక్క 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవతో ఈ యొక్క దుర్గంధం నుండి ప్రయాణికులకు అదే విధంగా స్థానికులకు ఇబ్బంది లేకుండా బస్టాండ్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని వ్యర్థ పదార్థాల వాసన నుండి విముక్తి కలిగించాలని, వచ్చేది వర్షాకాలం చినుకు పడితే చిత్తడే బస్టాండ్ సమీపంలో సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



## ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం అందజేసిన సర్పంచ్

**రుద్రూర్, మే 15 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ కొండల్వాడి శంకర్ శుక్రవారం అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతిరోజు తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న వారికి అల్పాహారం అందించడం సంతోషంగా ఉందన్నారు. పనిచేస్తున్న సమయంలో ఎండకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని,ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వచ్చేటప్పుడు గొడుగులను వెంట తీసుకురావాలన్నారు.మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని పనిచేస్తున్న ప్రదేశంలో ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే



తమకు సమాచారం అందించాలని,ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆరోగ్య సిబ్బంది వద్దకు వెళ్లి పరీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్,నాయకులు తోట సంగయ్య,నేరుగంటి బాలరాజ్, షాదుల్, నాయకులు,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్జల్ తండాలో ఘనంగా ‘ఇందిరమ్మ ఇల్లు’ గృహప్రవేశం



**గాంధారి, మే 15 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం లోని గుర్జల్ తండాలో శుక్రవారం ‘ఇందిరమ్మ ఇల్లు’ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు లబ్ధిదారురాలు బర్ధవాల్ అనూష బాయి నిర్మించుకున్న నూతన గృహంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సభ్యులు గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి అంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దశరథ్ నాయక్, స్థానిక సర్పంచ్ స్వాతి బాయి, ఉప సర్పంచ్ ఢ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉదల్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అనేక కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీపీఓ స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్యతో పాటు గ్రామ పెద్దలు, తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారుల ఆనందంలో భాగస్వాములయ్యారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతుల అవగాహన సదస్సు

యూరియా వాడకం తగ్గించి ఖర్చు ఆదా చేయండి
రైతులకు శాస్త్రవేత్తల సూచన



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే** 15 బిపిపేట మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో శుక్రవారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి జై ఆర్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఏ.వెంకట్ రామ్, టీచింగ్ అసోసియేట్ రషీద్ ఖాన్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి సాగు ఖర్చు తగ్గించుకోవాలని నేలలోని పోషక విలువలను పెంచుకోవాలని వారు సూచించారు. అవసరానికి మించి రసాయనాల వాడకాన్ని తగ్గించి ప్రకృతిని రక్షించాలని, సేంద్రియ ఎరువులను వాడాలని సమగ్ర పురుగు నియంత్రణ పద్ధతులు పాటించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నదాతలకు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజా గౌడ్, వివిధ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, అన్నదాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## షాబ్దిపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ రేకుల పల్లి పద్మ

గ్రామ పంచాయతీ సెక్రెటరీ లింగం గ్రామ పాలక వర్గం
ప్రదేశంలో అవగాహన సమావేశం



**కామారెడ్డి రూరల్ మే 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం షాబ్దిపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఏం జి ఎం ఆర్ ఈ జి ఎస్) కింద కొనసాగుతున్న పనుల ప్రదేశంలో విస్తృత స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రేకుల పల్లి పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ ఏ), రవి మేట్స్, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వివరించారు. ముఖ్యంగా మట్టి పనులు, చెక్‌డ్యాంల నిర్మాణం, కాలువల శుభ్రపరిచే పనులు, రోడ్ల అభివృద్ధి, మొక్కల సంరక్షణ వంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో కూలీల హక్కులు, పని గంటలు, వేతనాల చెల్లింపు విధానం, హాజరు నమోదు, భద్రతా చర్యలు వంటి అంశాలపై పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ అవగాహన కల్పించారు. పనుల ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. వేసవి కాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైనంత నీరు తాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వేతనాల జాప్యం, మరిన్ని పనుల కల్పన, పనుల ప్రదేశంలో సౌకర్యాల పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు. దీనిపై స్పందించిన సర్పంచ్ మరియు అధికారులు కూలీల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. పనులను నాణ్యతతో పూర్తి చేసి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా కూలీలు, యువకులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం.విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు.పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి..విద్యార్థులు ఈ పుస్తకాలు,ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని



పేర్కొన్నారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లైబ్రరీ అనేది చదువుకునేందుకు మంచి అవకాశమని, మిగతా వారితో పోటీ పడే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. తాను కూడా లైబ్రరీలో చదివానని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు వార్త పత్రికలు చదవాలని సూచించారు.దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని వివరించారు. సమయం చాలా విలువైందని, సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ణీత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప,జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## క్షతగాత్రుడైన ఆక్టోపస్ కానిస్టేబుల్ కుటుంబానికి

# రూ. 64 లక్షల బీమా చెక్కు అందజేత

**హైదరాబాద్ :** విధి నిర్వహణలో ప్రమాదానికి గురై కోమా స్థితిలో చికిత్స పొందుతున్న ఆక్టోపస్ కానిస్టేబుల్ జి. రజనీకాంత్ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద రూ. 64,00,000/- (అరవై నాలుగు లక్షల రూపాయలు) బీమా పరిహారం మంజూరైంది. బేగంపేటలోని ఆక్టోపస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో.. డిజి ,(ఆపరేషన్స్) డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును కానిస్టేబుల్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అందజేశారు. టి.జి.ఎస్.పి 3వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ జి. రజనీకాంత్.. జనవరి 8, 2025 నుండి ఆక్టోపస్‌లో డెప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది అక్టోబర్ 2వ తేదీన ఇబ్రహీంపట్నంలోని కమాండో ట్రైనింగ్ సెంటర్‌లో ఆపరేషనల్ విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా.. ఉదయం 11.55 గంటల సమయంలో మోటార్ సైకిలిస్ట్ ఢీకొనడంతో రజనీకాంత్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన సిబ్బంది ఆయన్ను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో రజనీకాంత్‌కు తలకు శస్త్రచికిత్స (స్కల్ ఫ్లాప్ సర్జరీ) జరిగింది. ప్రస్తుతం ఆయన సెమీ అన్ కాన్షియస్ స్టేట్ (పాక్షిక అపస్మారక స్థితి) లో ఉండటంతో, బంజారాహిల్స్‌లోని రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఫిజియోథెరపీ, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై అక్టోబర్ 2వ తేదీ రాత్రి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 573/2025 కింద కేసు నమోదైంది. రజనీకాంత్‌కు మొయినాబాద్ ఎస్‌బీఐ శాఖలో 'పోలీస్ శాలరీ సిల్వర్ ప్యాకేజీ' అకౌంట్ ఉంది. దీనికి ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఒప్పందం ఉంది. కానిస్టేబుల్ పరిస్థితిని గమనించిన ఆక్టోపస్ డీజీ డాక్టర్ అనిల్ కుమార్ .. వెంటనే స్పందించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ ప్రక్రియను



వేగవంతం చేయాలని సూచించారు ఆక్టోపస్ ఎస్పీ (అడ్మిన్) ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో.. బ్రావో స్వాట్ టీమ్ డీఎస్పీ పి. విజయ్ కుమార్, బేగంపేట హెడ్‌క్వార్టర్స్ ఇన్‌స్పెక్టర్ (కమ్యూనికేషన్స్) బి. శ్రీనివాసరావు నిరంతరం బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేశారు. దీనితో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రూ. 64 లక్షల క్లెయిమ్ మంజూరైంది. మంజూరైన రూ. 64 లక్షల చెక్కును డీజీ డాక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా రజనీకాంత్ తండ్రి కొమరయ్య, తల్లి నాగమణి, సోదరుడు నరేష్, సోదరి శిరీషలకు అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు ఇంతలా అండగా నిలవడంపై కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్‌బీఐ పోలీస్ శాలరీ ప్యాకేజీ ద్వారా లభించే బీమా సౌకర్యాలు, భద్రతపై సిబ్బంది అంతా అవగాహన కలిగి ఉండాలని, ఈ ప్యాకేజీ సిబ్బంది కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్ ఎస్పీ (అడ్మిన్) ఎం. వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. రఘునందన్ రావు, ట్రైనింగ్ కన్సల్టెంట్ కల్నల్ భరత్ ప్రసాద్, డీఎస్పీలు, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు నరేందర్ చౌదరి, నందన్, ఆనంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ చెక్‌పోస్టుల ఏర్పాటు

## తనిఖీలను ముమ్మరం చేసిన కరీంనగర్ కమిషనరేట్ పోలీస్

**కరీంనగర్ :** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా నివారణే ధ్యేయంగా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచడంతో పాటు విధుల్లో ఉండే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు, భద్రతా పరికరాలను సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే కరీంనగర్ పరిధిలోని మగ్దూంపూర్ చెక్‌పోస్టును సీపీ గురువారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లు, సరిపడా లైటింగ్ వసతి మినహా మిగిలిన రక్షణ పరికరాల కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందిస్తూ తనిఖీలలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా శనివారం నుండి ప్రతి చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల వసతులను విధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు.ఇకపై ప్రతి చెక్‌పోస్టు వద్ద రాత్రి వేళల్లో తనిఖీల కోసం 3 టార్చ్ లైట్లు,వాహనాలను నిలిపివేసేందుకు మరియు సిబ్బంది రక్షణ కొరకు 3 ఎల్‌ఈడీ బాటన్లు, అత్యవసర అలర్ట్‌ల కోసం సిబ్బంది వద్ద విజిల్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.వీటితో పాటు చెక్‌పోస్టుల గుండా వెళ్లే ప్రతి



వాహనం మరియు వ్యక్తుల కదలికలను నిరంతరం రికార్డ్ చేసేందుకు వీలుగా 2 సీసీటీవీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేసి పక్కా నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో సిబ్బంది సుదూర ప్రాంతాల వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగినన్ని లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లను ధరించాలని, అత్యవసర సమాచార మార్పిడి కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ బేస్ సెట్లను ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. అలాగే చెక్‌పోస్టుల మీదుగా రాకపోకలు సాగించే అనుమానాస్పద వాహనాల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, చట్టవిరుద్ధమైన రవాణాకు అడ్డుకట్ట వేసేందుకే ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలు మరియు వాహనదారులు చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా

## ఐకెపి ప్యాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి సాయన్న



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే** 15 సిరికొండ మండలం గడ్కోలు గ్రామంలో ఐకెపి కొనుగోలుసెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి సాయన్న మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి దొడ్డు రకం ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైస్ మిల్లకు చేరవేయాలని ఆయన తెలియజేశారు ధాన్యం కొనుగోలు ఇటువంటి ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు కొనుగోలులో కూలీల కొరత లారీల కొరత ఏమైనా ఉంటే పై అధికారులకు తెలియజేయలని ఆయన అధికారులను కోరారు

## ఉమ్మడి కొండాపూర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 15** సిరికొండ మండలం ఉమ్మడి కొండాపూర్, గోప్య నాయక్ గ్రామపంచాయతీలో డిఆర్డిఏ పిడి సాయన్న ఆకస్మిక తనిఖీ చేశారు కూలీల హాజరు సౌకర్యాలు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు అలాగే గోపియా నాయక్ తండాలో ఎంపీటీ పనులను పరిశీలించారు పనుల్లో నాణ్యతను గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీఓ టిఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు పాల్గొన్నారు

## బోధన్ సహకార సంఘాల అధ్యక్షులను డైరెక్టర్లను నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్...




**ప్రజా జ్యోతి బోధన్. మే. 15..** బోధన్ ఆర్టీవో కార్యాలయం ధర్నా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. సహకార సంఘాల అధ్యక్షులను డైరెక్టర్లను నియమించాలని ప్రభుత్వం తీసుకుంటూ నిర్ణయాన్ని సంహరించుకోవాలని రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బోధనా ఆర్టీవో కార్యాలయం ముందు ధర నిర్వహించారు రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంజర భూమయ్య జిల్లా ఉపాధ్యక్షులు నగల హనుమంతరావు ప్రసంగిస్తూ సహకార సంఘాలను ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్యాడి సెంటర్లో కనీస సౌకర్యాలు కల్పించాలి ఎమ్మార్వో బాలయ్య



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )**15 ఇందల్వాయి మండల కేంద్రంలోని వెంగల్పాడు తీర్మానపల్లి ప్యాడి సెంటర్లను సందర్శించిన ఎమ్మార్వో బాలయ్య. అనంతరం రైతులతో మాట్లాడుతూ వడదెబ్బకు తినకుండా ప్రతి ప్యాడి సెంటర్లో టెంటు కచ్చితంగా ఏర్పాటు చేయాలని నీటి వసతులు కల్పించాలని రవాణా సౌకర్యాలు ఇబ్బందులు కలిగితే మా దృష్టికి తీసుకురావాలని రైతులకు ఆయన చెప్పడమైనది అనంతరం సంబంధిత పాడిసెంటర్ అధికారులతో మాట్లాడుతూ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి కాబట్టి ధాన్యాన్ని పూర్తిగా పంపించే ఏర్పాట్లు చేయాలని రైతులు నష్టపోకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలయ్య జిపిఓ ప్రభాకర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# సంపాదకీయం


## ఎన్నాళ్లీ లీకులు

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహారాష్ట్రలోని నాసిక్ వైద్యుడు డాక్టర్ శుభం ను సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. విచారిస్తున్న క్రమంలో దారుణమైన నిజాలు బయటపడుతున్నాయి. శుభం వైద్యుడిగా కొనసాగుతున్నాడు. కానీ ఒక్కరోజు కూడా మెడికల్ కాలేజీకి వెళ్లలేదు. ఇతడి స్వస్థలం నందగావ్. ఇతడు నాసిక్ ప్రాంతంలో కోచింగ్ కారిడార్ ప్రాంతంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. దాని నేమ్ బోర్డు లో శుభం పేరు ముందు డాక్టర్ అని రాసి ఉంటుంది. స్థానికంగా అతడు తనను తాను డాక్టర్గా పరిచయం చేసుకున్నాడు. అంతేకాదు ఎంబిబిఎస్, బిడిఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ కోర్సులలో అడ్మిషన్ల కోసం ప్రయత్నాల సాగించే విద్యార్థులకు అతడు సలహాలు ఇస్తుంటాడు. 2021లో భోపాల్ సమీపంలోని సత్యసాయి యూనివర్సిటీలో బ్యాచ్లర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ కోర్సు ఇతడు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే పోలీసులు విచారణలో ఆ యూనివర్సిటీ వీసీని సంప్రదించారు. అప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం అడ్మిషన్ సమయంలోనే శుభం యూనివర్సిటీ కి వెళ్ళాడు. ఆ తర్వాత తరగతులకు హాజరు కాలేదు. నీట్ క్వశ్చన్ పేపర్ లీకేజీ వ్యవహారం ముందుగా రాజస్థాన్లో వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత విచారణ జరుగుతున్న కొద్ది అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పేపర్ ను శుభం పదిలక్షలకు కొనుగోలు చేశాడు. కొరియర్ లో ప్రశ్నపత్రం వస్తే.. దానిని పిడిఎఫ్ లాగా మార్చాడు. ఆ తర్వాత దానిని గురుగ్రామ్ ప్రాంతంలో ఒక వ్యక్తికి 15 లక్షలకు అమ్మాడు. ఈ పేపర్ మొత్తం అనేక రాష్ట్రాలను చుట్టింది. పలువురు విద్యార్థులు రెండు నుంచి ఐదు లక్షల వరకు వెచ్చించి కొనుగోలు చేశారు. అయితే క్వశ్చన్ పేపర్ లీకేజీ బయటపడడంతో.. శుభం పరారీ లో ఉన్నాడు. తర్వాత తనను ఎవరు గుర్తుపట్టకుండా ఉండడానికి గుండు చేయించుకున్నాడు. అయితే పోలీసులు డిజిటల్ ఆధారాలు సేకరించి అతడిని అరెస్ట్ చేశారు. శుభం సోదరుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ అనేది ఈ పరీక్ష రాసిన విద్యార్థుల గుండెల్లో దిగి న బాకు మాత్రమే కాదు, లక్షలాది జీవితా ల్లో ఒక్కసారిగా వెలుగు ఆరిపోవడం లాంటి ది కూడా. నెలల తరబడి కాదు, ఏళ్లుగా నిద్ర మానేసి, ఫోన్లు దూరం పెట్టి, పండుగలు వదిలేసి, తమ యౌవనాన్ని ప్రశ్నాపత్రాల మధ్య బంధించిన పిల్లలకు పరీక్ష రద్దు అనే రెండు మాటలు వార్తలా వినిపించవు. అవి గుండెలమీద పడే బరువులా అనిపిస్తాయి. పాపం, పుణ్యం తెలియకుండా కష్టాన్ని మా త్రమే నమ్ముకొని ఈసారి బాగా రాశామని, మంచి ర్యాంకు వస్తుందని ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు ఇప్పుడు మళ్లీ సందిగ్ధంలో పడ్డారు. విద్యార్థుల కంటే ఎక్కువగా వారి తల్లిదండ్రులు తల్లడిల్లిపోతు న్నారు. పైసా పైసా కూడబెట్టి పిల్లలను చదివించారు. కొందరు బంగారం అమ్మారు. మరికొందరు పొలాలు తాకట్టు పెట్టారు. మధ్యతరగతి కుటుంబాల్లో డాక్టర్ అవ్వాలనే కల ఒక వృత్తిపై ఆశ మా త్రమే కాదు. అది ఒక తరాన్నే మార్చే ఆశ యం. ఇప్పుడు వారిని వెంటాడుతున్నది పరీక్ష రద్దయిందనే బాధ మాత్రమే కాదు, మళ్లీ అదే స్థాయిలో రాయగలమా? అనే భ యం కూడా. ఒక పరీక్షను మళ్లీ నిర్వహించడం సాధ్యమే కావచ్చు. కానీ, ఒకసారి విరి గిపోయిన మనసును తిరిగి అదే ధైర్యంతో నిలబెట్టడం అంత సులభం కాదు. పేపర్ లీక్ అయిందని, నిర్వహణలో లో పాలు జరిగాయని, అవకతవకలపై అనుమానాలు వచ్చాయని అధికారిక కారణాలు విని పించవచ్చు. కానీ, ఇక్కడ అసలు ప్రశ్న ఇం కొకటి ఉంది. దేశంలో అత్యంత కీలకమైన పరీక్షలలో ఒకటైన నీట్ను కూడా నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించలేకపోతే వి ద్యార్థులు ఇంకేం నమ్మాలి? పరీక్షల మీద నమ్మకం కూలిపోవడమనేది కేవలం విద్యావ్యవస్థ సమస్య కాదు. అది సమాజ నైతికత కదలిపోతున్నదని చెప్పడానికి సంకేతం. ఎందుకంటే పరీక్షలు కేవలం మార్కులు ఇవ్వవు. నువ్వు కష్టపడితే ముందుకు వెళ్లగలవనే విశ్వాసాన్ని కూడా ఇస్తాయి. ఇప్పుడు అ దే విశ్వాసం ముక్కలవుతోంది. దేశవ్యాప్తం గా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు నీట్ రాస్తున్నారు. వారిలో చాలా మంది సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. వాళ్లకు ప్రతిభ ఒక్కటే మూలధనం. కానీ, ఇప్పుడు ఎక్కడో, ఎవరో వ్యవస్థను మోసం చేస్తే తన కష్టం వృథా అవుతుందా? అనే భయం పెరుగుతోంది. ఇది ఏ విద్యార్థికైనా అత్యంత ప్రమాదకరమైన మానసిక స్థి తి. ఎందుకంటే ఆశ కోల్పోయిన యువత ఇ చ్చే నిశ్శబ్దం కన్నా భయంకరమైనది మరొకటి ఉండదు. నీట్ చుట్టూ ఇప్పుడు మరో పెద్ద ప్రశ్న నిలుస్తోంది. కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును ఒకే రోజు, ఒకే పరీక్షతో నిర్ణయించడం నిజంగా న్యాయమేనా? ఒక గ్రామంలో తె లుగు మీడియంలో చదివిన విద్యార్థి, అత్యంత ఖరీదైన కోచింగ్ తీసుకున్న నగర విద్యార్థితో ఒకేస్థాయిలో పోటీ పడుతున్నాడని చెప్పడం సులభం. కానీ, వాస్తవ పరిస్థితులు అంత సమానంగా లేవు. ఒకరికి టెస్ట్ సిరీస్లు, ప్రత్యేక శిక్షణ, డిజిటల్ సదుపాయా లు ఉంటే, మరొకరికి కనీసం సరైన విద్యుత్ సదుపాయం కూడా ఉండకపోవచ్చు. అయినా ఇద్దరికీ ఒకే మెరిట్ కొలమానం వర్తింపజేయడం నిజంగా సమానత్వమేనా? మెరిట్ అనే పదం వినడానికి గొప్పగా ఉంటుంది. కానీ ఆ మెరిట్ వెనుక కుటుంబ పరిస్థితి ఏమిటి? ఆర్థిక స్థితి ఏమిటి? అవకాశాలు ఎంతవరకు అందుబాటులో ఉన్నాయి? అ నే ప్రశ్నలూ ఉంటాయి. కొందరు కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి సిద్ధమవుతుంటే, మరికొందరు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వనరుల మధ్య చదువుతు న్నారు. పరీక్ష అందరికీ ఒకటే కావచ్చు. కానీ, అవకాశాలు మాత్రం అందరికీ ఒకేలా లేవు. నీట్ వంటి పరీక్షలు వచ్చిన తర్వాత విద్య అంటే జ్ఞానం అనే భావన క్రమంగా బలహీనపడుతోంది. ఇప్పుడు చాలామంది విద్యా ర్థులు పాఠాన్ని అర్థం చేసుకోవడానికి కాదు, ప్రశ్నకు సరైన సమాధానం గుర్తుపెట్టుకోవడానికి మాత్రమే చదువుతున్నారు. పాఠశాలలు విద్య నేర్పే స్థలాలుగా కాకుండా, పరీక్షలకు సిద్ధం చేసే గదులుగా మారిపోతున్నాయనే విమర్శలు పెరుగుతున్నాయి. కోట్ల రూపాయల కోచింగ్ పరిశ్రమ విద్యార్థుల ఆశలను మాత్రమే కాదు, వారి భయాలను కూడా వ్యాపారంగా మార్చేసిందిఉదయం నుంచి రాత్రి వరకు టెస్టులు, ర్యాంకులు, పోలికలు, ఒత్తిళ్లు... ఇవన్నీ కలిసి విద్యార్థి బాల్యాన్ని మెల్లగా మింగేస్తున్నాయి. డాక్టర్ కావాలనే కల ఇప్పుడు చాలామందికి సేవాభావం కంటే బతుకుపోరాటంగా మారిపో యింది. ఈ వ్యవస్థలో పిల్లలు చదువుకుంటూ పెరగడం లేదు. కేవలం ఒత్తిడి మధ్య పెద్దవాళ్లు అవుతున్నారు.

నీట్ గురించి మాట్లాడేటప్పుడు మనం మార్కులు, ర్యాంకులు, సీట్ల గురించి ఎక్కువగా మాట్లాడతాం. కానీ, విద్యార్థుల మాన సిక ఆరోగ్యం గురించి చాలా తక్కువగా చర్చిస్తాం. ఒక విద్యార్థి సంవత్సరాల కష్టం ఒక్క పరీక్షపై ఆధారపడినప్పుడు, అతని మనసులో భయం కలగడం సహజం. 'ఫలితం రాకపోతే నా విలువ ఏమిటి?' అనే ప్ర శ్న చాలామంది పిల్లల్ని కుంగదీస్తోంది. బ యటికి కనిపించేది చదువు మాత్రమే. కానీ వారు తమ మనస్సులలో ఒంటరితనం, ఆందోళన, నిరాశతో కూడిన యుద్ధం చేస్తున్నారు. పరీక్ష రద్దు వార్త వచ్చిన క్షణంలో కొందరు ఆగ్రహం వ్యక్తం చేసి ఉండొచ్చు. కొందరు ఏడ్చి ఉండొచ్చు. కానీ, ఇంకా ప్రమాదకరమైన స్పందన మరొకటి ఉంది. అది నిశ్శబ్దం. ఎందుకంటే చాలామంది పిల్లలు ఇప్పుడు అలసిపోయారు; కేవలం చదువుతో కాదు, నిరంతర ఒత్తిడితో. ఇప్పుడు చేయాల్సింది మళ్లీ పరీక్ష నిర్వహించడం మాత్రమే కాదు. ముందుగా విద్యార్థుల నమ్మకాన్ని తిరిగి నిర్మించాలి. తప్పు ఎక్కడ జరిగిందో స్పష్టంగా చెప్పాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విచారణలు పారదర్శకంగా జరగాలి. ఎందుకంటే రహస్యంగా జరిగే విచారణలు అనుమానాలను మరింత పెంచుతాయి. పరీక్షా నిర్వహ ణ వ్యవస్థను సాంకేతికంగా మరింత భద్రం గా మార్చాలి. ప్రశ్నాపత్రాల రవాణా నుంచి పర్యవేక్షణ వరకు ప్రతి దశలో డిజిటల్ ట్రాకింగ్ ఉండాలి. అంతకంటే ముఖ్యంగా, ఒకే పరీక్షతో జీవితాన్ని నిర్ణయించే విధానం గురించి దేశవ్యాప్తంగా పెద్ద చర్చ ప్రారంభం కావాలి. స్కూల్ విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలా? బహుళ దశల మూల్యాంకనం అవసరమా? రాష్ట్ర విద్యావ్యవస్థల పాత్ర పెరగాలా? అనే ప్రశ్నలపైనా చర్చ జరగాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు ప్రత్యేక మద్దతు, స్థానిక భాషల్లో నాణ్యమైన వనరులు అందుబాటులోకి రావాలి. అలాగే ప్రతి కీలక పరీక్ష తర్వాత విద్యార్థులకు, తల్లిదండ్రులకు మానసిక కౌన్సెలింగ్ సపోర్ట్ కూ డా అవసరం. ఎందుకంటే పిల్లలు విఫలమవుతున్నది చదువులో కాదు, ఒత్తిడిని ఒం టరిగా మోయడంలో. దేశ భవిష్యత్తు పరీక్షా హాళ్లలో కూర్చు న్న ఆ పిల్లల చేతుల్లోనే ఉంది.

# పొదుపు సూత్రాల వెనుక వైఫల్యాలు

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో భవిష్యత్తులో భారత్ పెను ప్రభావాలకు లోనవుతున్నదని, ప్రజలంతా పొదుపు సూత్రాలు పాటించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. దేశభక్తి ప్రదర్శిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని ఉపదేశాలు ఇవ్వడంతో యావత్ దేశం ఉలిక్కిపడింది. జీఎస్టీ తగ్గించాం.. వస్తువులు కొనండి, దీపావళి, విజయదశమి పండుగ సంబరాల్లో మునగండని, నిన్నమొన్నటివరకు దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని ప్రగల్భాలు పలికిన ప్రధాని హఠాత్తుగా యూటర్న్ తీసుకున్నారు. 'బంగారం కొనొద్దు, విదేశీ ప్రయాణాలు చేయొద్దు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ఆదా చేయండి, రైతులు ఎరువులను, ప్రజలు వంట నూనెలను తక్కువగా వాడాలంటూ ' అంటూ పొదుపు సూత్రాలు వల్లించారు. ప్రధాని మోదీ స్వభావాన్ని పన్నెండేండ్లు గా గమనిస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతున్నది. విజయం ఆయన ఖాతాలో, వైఫల్యాలను ఇతరుల ఖాతాలో జమ చేయడం ఆయన థియరీ. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమై సుమారు రెండున్నర నెలలు గడుస్తు న్నా, యుద్ధంతో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకకు మోదీ సరైన చర్యలు తీసుకోలేదు. దాదాపు 80% శాతం చమురు, గ్యాస్ వంటివి ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటాం. ఇందులో అత్యధికంగా హెర్మూజ్ జలసంధి ద్వారా మనకు చేరుతాయి. అయినా ప్రధాని దృష్టి సారించలేదు. పశ్చిమాసియా సంక్షోభం, రాబోయే కాలం లో భారత్ ఎదుర్కొనే గ్యాస్, చమురు, ఎరువులు, వంట నూనెల కొరత, ముఖ్యంగా విదేశీమారక నిల్వలు తగ్గుదల వంటి పలు సమస్యల పరిష్కారం కోసం అని చెప్తూ ప్రజలకు ప్రధాని పొదుపు సూత్రాలు బోధించారు. ఇటువంటి సమస్యలు వస్తాయని ఆయనకు ముందే తెలుసు. కానీ డబుల్ ఇంజిన్ సర్కార్లు ఏర్పాటు చేయడానికి, ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, విభజన రాజకీయాలు చేసి, వారు అనుకున్న రాష్ట్రాల్లో అధికారం కోసం వాస్తవాలు దాచిపెట్టారు. దేశ ఆర్థిక పరిస్థితిపై నిజాలు దాచటం ఎంతవరకు సమంజసం? ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలను మోసం చేయటమే! ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తకుండా దేశభక్తి, మత క్రతువుల పేరుతో తప్పించుకోవటం బీజేపీ నేతలకు అలవాటే. ప్రజలు, ముఖ్యంగా జెన్జీ యువత ఈ విషయం గ్రహించాలి. పెద్దవాళ్లు యువతకు అర్థమయ్యేలా చెప్పాలి. 2016లో అర్ధరాత్రి ఆగమేఘాలపై ప్రధాని మోదీ పెద్దనోట్లను రద్దు నిర్ణయం ప్రకటించారు. అప్పుడు ప్రారంభమైన దేశ ఆర్థిక వ్యవస్థ పతనం, కోవిడ్ కాలంలో మరింత క్షీణించింది. ఇటీవలి కాలంలో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ట్రంప్ ప్రతీకార సుంకాలు, వలస వ్యతిరేక విధానాలు, తాజాగా అమెరికా–ఇరాన్ యుద్ధంతో మన దేశం అన్నిరంగాల్లో వెనుకబాట పట్టడంతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి దాపురించింది. నిన్నమొన్నటి వరకు దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నదని, జీడీపీ, బిలియనీర్ల సంఖ్య పెరుగుతున్నదని గొప్పలు చెప్పుకొని జబ్బలు చరుచుకున్న కేంద్ర పాలకులు యూటర్న్ తీసుకున్నారు. ఆర్థిక రంగ వైఫల్యంపై ఆరోపణల నుంచి బయటపడేందుకు ప్రధాని పొదుపు సూత్రాలు వల్లించారు. ఎన్నికలు అయిపోయాయి కనుక అతి త్వరలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే అవకాశం ఉన్నది. ఇక నిత్యావసర వస్తువులు, ఎరువుల ధరలు పెరిగి, దేశ ప్రజానీకం యావత్తు బతకడానికి ముప్పుతిప్పలు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదేనా మోదీ పన్నెండేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చే అచ్చేదిన్? ఏమి కొనాలి, ఏమి తినాలి అనే స్థాయికి దేశం దిగజారింది. నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఉపాధి లేమితో లక్షలాది కుటుంబాలు కునారిల్లుతున్నాయి. పుండుమీద కారం చల్లినట్టు మోదీ పొదుపు సూత్రాలు ప్రజల్లో మరిన్ని భయాలు సృష్టిస్తున్నాయి. అరవై ఏండ్లపాటు కాంగ్రెస్ పాలనలో దేశం ఏమీ అభివృద్ధి చెందలేదని చెప్పి, 2014లో కేంద్రంలో గద్దెనెక్కిన మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ పన్నెండేండ్ల పాలనలో ఏమి సాధించిందో ఇకనైనా తెలుపాలి. 2014లో రూపాయి మారకం విలువ 58 రూపాయలుగా ఉంటే.. నేడు 95.80కు పతనమైంది. మోదీ అధికారం చేపట్టే నాటికి విదేశీ రుణం 446 బిలియన్ డాలర్లు ఉంటే.. నేడు 755 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. నాడు ప్రతీ భారతీయుడిపై రూ.48,296 అప్పు ఉంటే.. ఇప్పుడు రూ.1,48,000 ఉన్నది. దేశంలో ఏదైనా సంక్షోభం వస్తే చేతులెత్తేయడం, నీట్గా దేశభక్తి ముసుగు తొడిగి మోదీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఐదేండ్ల క్రితం కొవిడ్ కాలంలో, నేడు పశ్చిమాసియా సంక్షోభంలో ఇదే ధోరణిని మోదీ ప్రదర్శిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్, గతిశక్తి, స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, వికసిత్ భారత్ వంటి నినాదాలతో దేశం పరుగులు పెడుతున్నదని లేని గొప్పలు చెప్పుకోవటం పరిపాటిగా మారింది. సమస్యలు, సంక్షోభాలు ఏర్పడితే చాకచక్యంగా వ్యవహరించి తప్పించుకుంటున్నారు. మోదీ పాలనలో కార్పొరేట్ దిగ్గజాలు భారీ సంపదను పోగేసుకుంటున్నాయి. కానీ దేశంలో సుమారు 80 శాతం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు ఏమీ మెరుగుపడలేదని పలు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని పాలకులకు ధ్యాస లేదు. అందువల్లనే మన దేశాభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ గాలిబుడగలా తయారైంది.




ఇకనైనా ప్రజలు, యువ త పాలకుల విధానాలను, అసలు రంగును గ్రహించాలి. తమ జీవితాలకు, తలసరి ఆదాయం జీవన ప్రమాణాలు మెరుగుకు కృషి చేసే వారికి అధికారం ఇవఇవ్వడానికి తమ వంతు పాత్ర పోషించాలి. కుల, మత, వర్గ, ప్రాంతీయ భాషా తదితర అంశాల ఆధారంగా ఓట్లు దండుకునే పార్టీలను, నేతలను దూరంగా ఉంచడం మంచిది. జెన్జీ యువత తమ ఆకాంక్షలు నెరవేర్చే వారికే అధికారం ఇవ్వాలి. కట్టబెట్టడం ద్వారానే వికసిత్ భారత్ సాధ్యం. పౌర సమాజమా..నేటి పాలకుల విధానాలు వాస్తవరూపంలో విశ్లేషణ చేయాలి. మహనీయుడు లెనిన్ ఇలా చెప్పాడు 'పాలకుల విధానాలు, మాటల్లోని అంతరార్థం ప్రజలు గ్రహించలేనంత కాలం మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటారు'. సుమారు శతాబ్దం క్రితం ఆయన చెప్పిన మాటలు నేటికీ వాస్తవమే కదా!

# పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఆ పార్టీ నేతలు ఒకసారి గుర్తుచేసుకోవాలి. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న మూడు డీఏలను తక్షణం ఇస్తామన్నారు. ఒకటో తేదీన తప్పకుండా వేతనాలు వచ్చేలా చూస్తామన్నారు. సప్లిమెంటరీ బిల్లులను 15 పని దినాల్లో క్లియర్ చేస్తామని నమ్మబలికారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని చెప్పుకొచ్చారు. కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పెద్దలు మ్యానిఫెస్టోలను అటకెక్కించారు... ప్రజలను మర్చిపోయారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొత్త పీఆర్సీ ప్రకటించి, ఆరు నెలల్లోపు సిఫారసులను అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. కానీ ఇప్పుడు ఉద్యోగులు పెన్షనర్లు అరిగోస పడుతున్నా హస్తం పార్టీనేతలు చోద్యం చూస్తున్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్తో అన్ని రకాల జబ్బులకు అన్ని దవాఖానల్లో వైద్యం అందించేలా హెల్త్ కార్డులు జారీ చేస్తామని బుకాయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఓట్లే కీలకం. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటింది. ఇంతకాలం ఓపిక పట్టాం. కానీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ఈ క్రమంలో ఉద్యోగ జేఏసీ 2025 మే నెలలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించగా, 'ఉద్యోగులకు ఇవ్వడానికి నా దగ్గర డబ్బులు లేవు. నన్ను కోసినా డబ్బులు లేవు. దేశంలో అప్పులు ఎవరూ ఇవ్వడం లేదు. అప్పు కోసం వెళ్తే దొంగలాగా చూస్తున్నారు. నేను ఏ సంక్షేమ పథకాలు ఆపి ఉద్యోగులకు ఇమ్మంటారు?' అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న మనిషి అనాల్సిన మాటలేనా ఇవి? ఇంత నిర్లక్ష్య ధోరణి ఏంటి?

ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత వచ్చే బెనిఫిట్స్ డబ్బులకు సంబంధించి, ఎన్నో ప్రణాళికలు వేసుకుంటారు. శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల అడియాశలు చేసింది. నిధుల కొరత ఉన్నదని చెప్తూ రిటైర్డ్ ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం దీంతో అనారోగ్యంతో దవాఖానపాలైన వారు తమ గోడు వినాలంటూ పాలకులకు వీడియో సందేశాల ద్వారా విన్నవించాల్సి వస్తున్నది. సుదీర్ఘ కాలం ప్రభుత్వంలో పనిచేసిన ఉదోగులుగా గౌరవంగా బతికిన వారు నేడు చికిత్సకు కూడా డబ్బులు లేక అరిగోస పడాల్సి వస్తున్నది. మరికొందరైతే తల్లిదండ్రులకు సరైన వైద్యం అందించలేక ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అవస్థను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్రెడ్డికే దక్కుతుంది. డబ్బులు లేవు అంటున్న సర్కార్కు మూసీ సుందరీకరణకు రూ.1.5 లక్షల కోట్లు, గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రూ.5 వేల కోట్లు, ప్రపంచ అందాల పోటీలు, మెస్సీ ఫుట్బాల్ పోటీలు, గ్లోబల్ సమ్మిట్లకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఆర్భాటాల కోసం ప్రజాధనాన్ని దుబారా చేస్తూ కోట్లాది రూపాయలు అప్పులు తెస్తున్నారు. కానీ రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు ఇవ్వడానికి మాత్రం డబ్బులు ఎందుకు లేవు? ఈ నేపథ్యంలో సమస్యల సాధనకు టీజీఈజేఏసీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది. గత నెల 17న నిరసన ప్రదర్శనలు చేపట్టింది. మే 5వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు నిర్వహించింది.




రిటైర్డ్ ఉద్యోగులు చేపట్టిన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నింది. మే 2న ఉద్యోగుల జేఏసీతో చర్చల సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడడానికి 100 రోజుల్లో రూ. 6 వేల కోట్లు చెల్లిస్తామని సీఎం చెప్పారు. పీఆర్సీ రిపోర్టు తక్షణమే తెప్పించుకుంటామని, ఉద్యోగుల, పెన్షనర్లకు జూన్ 1 నుంచి హెల్త్ కార్డులు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీతో సమావేశం నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. మరి ఏప్రిల్ 2026లో రూ.1,000 కోట్లు పెండింగ్ బిల్లులు కింద చెల్లించామని చెప్పారు కదా? ఆ వెయ్యి కోట్లు ఎవరెవరికి చెల్లించారు? దీనిపై శ్వేతపత్రం తక్షణం విడుదల చేయాలి. రూ.1,000 కోట్లలో సర్వీసులో ఉన్న వారికి రూ.500 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు రూ.500 కోట్లు అని ప్రకటించారు. రిటైర్డ్ ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు రెండున్నరేండ్లయినా చెల్లించకపోవడం దారుణం. జడ్పీ జీపీఎఫ్ ఉన్నవారికి 2025 అక్టోబర్ వరకు చెల్లించకపోవడం అన్యాయం. సర్కార్ వైఖరి తీవ్ర అభ్యంతరకరం.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ 25 నెలలుగా చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 92 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు అప్పులు తీర్చలేక మానసిక వేదన, అనారోగ్యంపాలై చనిపోయారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రిటైరైన 22,000 మందిలో బకాయిలు రాని దాదాపు 18,000 మంది కుటుంబాలను కాపాడాలని కోరుతున్నాం.

కొంతమంది పెన్షనర్లు హైకోర్టును ఆశ్రయించారు. వారికి పూర్తిస్థాయిలో చెల్లించకపోవడం కోర్టు ధిక్కరణ అవుతుంది. కనుక జూన్ 10–15 లోపు బకాయిలు చెల్లించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, కోర్టుకు రాని వారితో సహా ప్రతి ఒక్కరికీ ఏకమొత్తంలో అన్ని బకాయిలు చెల్లించాలని బాధిత పెన్షనర్ల సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాం. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవీ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం డీఎస్ నకార కేసులో 1982 డిసెంబర్ 17న ఇచ్చిన తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం 'పెన్షన్ ప్రభుత్వాలు ఇచ్చే భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు' అని ప్రభుత్వం గుర్తించాలి.

# డీహైడ్రేషన్ నుంచి కాపాడటంలో దీని తర్వాతే ఏదైనా

వేసవి కాలం వచ్చేసింది. ఎండలు తీవ్రమవుతున్న కొద్దీ మన శరీరంలోని నీటి శాతం చెమట రూపంలో వేగంగా తగ్గిపోతుంది. కేవలం నీళ్లు తాగడం మాత్రమే కాకుండా, మనం తీసుకునే ఆహారం ద్వారా కూడా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవచ్చు. వేసవి పండ్ల గురించి మాట్లాడేటప్పుడు అందరికీ మొదటగా గుర్తొచ్చేది 'పుచ్చకాయ'. దాదాపు 91 నుండి 92 శాతం నీటిని కలిగి ఉండే పుచ్చకాయ, ఎండల బారి నుండి మనల్ని రక్షించే అద్భుతమైన ఫలమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తుంది. ఎండలో తిరిగేటప్పుడు వచ్చే అలసట, తలనొప్పి వంటి సమస్యలను నివారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. పుచ్చకాయలో ఉండే అత్యధిక నీటి శాతం మరియు ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడతాయి. ఎండ వేడి వల్ల కలిగే అలసట, మైకము వంటి లక్షణాలను ఇది తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి మరియు లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎండ వల్ల దెబ్బతినే చర్మాన్ని రక్షించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారు కూడా దీనిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. ఇది కడుపుని నిండుగా ఉంచుతూనే శరీరాన్ని తేలికగా ఉంచుతుంది. పుచ్చకాయను ఉదయం పూట స్నాక్‌లా తీసుకోవడం లేదా పండ్ల ముక్కలతో కలిపి సలాడ్‌లా తీసుకోవడం మంచిది. ఎటువంటి చక్కెర కలపకుండా తాజాగా జ్యూస్ చేసుకుని తాగవచ్చు. దీనికి కొద్దిగా పుదీనా ఆకులు కలిపితే రుచితో పాటు చలువ కూడా చేస్తుంది. వేసవిలో వచ్చే ఇతర పండ్లైన కర్బూజ (90%), స్ట్రాబెర్రీ (91%), ఆరెంజ్ (87%) మరియు పైనాపిల్ (86%) లలో కూడా నీటి శాతం ఎక్కువే ఉన్నప్పటికీ, పుచ్చకాయ వీటన్నింటికంటే ముందంజలో ఉంది. అయితే, చాలామంది పండ్ల జాబితాలో దోసకాయను మర్చిపోతుంటారు. నిజానికి దోసకాయలో 95 నుండి 96 శాతం వరకు నీరు ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం వంటి ఖనిజాలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డీహైడ్రేషన్ బారిన పడకుండా శరీరాన్ని అద్భుతంగా కాపాడతాయి. కాబట్టి పుచ్చకాయతో పాటు దోసకాయను కూడా మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల వేసవి తాపాన్ని సులభంగా అధిగమించవచ్చు.

# తక్షణ శక్తికోసం ఏది తినాలి?

మన నిత్య జీవితంలో పనులు చేసుకోవడానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మన ఆహారం ద్వారా అందుతాయి. అయితే మనం తీసుకునే ఆహారం శరీరానికి ఏ సమయంలో, ఎలా శక్తిని ఇస్తుందనేది చాలా ముఖ్యం. కొన్నిసార్లు మనకు తక్షణమే ఉత్సాహం రావాల్సి ఉంటుంది. మరికొన్ని సందర్భాల్లో రోజంతా పని చేయడానికి స్థిరమైన శక్తి అవసరమవుతుంది. అటువంటి సమయాల్లో అరటిపండ్లు, ఖర్జూరాలు మనకు అద్భుతమైన ఎంపికలుగా నిలుస్తాయి. ఈ రెండూ శక్తిని అందించినప్పటికీ, వాటి పోషక విలువలలో ఉండే స్వల్ప తేడాల వల్ల వాటిని తీసుకునే సమయం వేరుగా ఉండాలి. అరటిపండ్ల విషయానికి వస్తే, వీటిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఒక మధ్యస్థ పరిమాణపు అరటిపండులో సుమారు 100 నుండి 150 కేలరీలు ఉంటాయి. వీటిలో సహజ చక్కెరలతో పాటు పిండి పదార్థాలు ఉండటం వల్ల శరీరానికి నిరంతరాయంగా, స్థిరమైన శక్తిని అందిస్తాయి. అంతేకాకుండా అరటిపండ్లలో ఉండే పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి వంటి పోషకాలు శరీర అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా కండరాల పనితీరును మెరుగుపరచడంలో పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది వ్యాయామం చేసే సమయంలో వచ్చే కండరాల తిమ్మిర్లను తగ్గించడానికి సహాయపడుతుంది.



మరోవైపు ఖర్జూరాలు తక్షణ శక్తిని అందించడంలో మేటిగా నిలుస్తాయి. కేవలం 3 నుండి 4 ఖర్జూరాలలో 90 నుండి 120 కేలరీలు లభిస్తాయి. వీటిలో సహజ చక్కెరలు పుష్కలంగా ఉండటం వల్ల నీరసంగా ఉన్నప్పుడు లేదా ఉపవాసం ఉన్నప్పుడు తీసుకుంటే వెంటనే ఉత్సాహం వస్తుంది. ఖర్జూరాల్లో చక్కెరతో పాటు ఫైబర్, ఐరన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారికి ఖర్జూరాలు ఒక అద్భుతమైన పోషకాహారంగా పనిచేస్తాయి. తీవ్రమైన శారీరక శ్రమ చేసేవారికి కూడా ఇవి తక్షణ ఇంధనంలా ఉపయోగపడతాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు పండ్ల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి. అరటిపండ్లు మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల ఇవి రక్తంలోని చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచవు. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు వీటిని సాధారణ పరిమాణంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు, పేగు ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఖర్జూరాలకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది చక్కెర స్థాయిని వేగంగా పెంచుతుంది. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఖర్జూరాలకు దూరంగా ఉండటం మంచిది. ఒకవేళ తీసుకోవాలనుకుంటే ఒకటి లేదా రెండు మాత్రమే తీసుకోవాలి, అందులోని ఫైబర్ చక్కెర నియంత్రణకు కొంతవరకు తోడ్పడుతుంది. మన శరీర అవసరాలను బట్టి ఈ రెండింటినీ ఎంచుకోవాలి. సులభంగా చెప్పాలంటే, మీరు వెంటనే రీఛార్జ్ అవ్వాలి అనుకుంటే ఖర్జూరాలు తీసుకోవాలి. అదే మీరు వ్యాయామం చేయాలన్నా లేదా రోజంతా చురుగ్గా ఉండాలన్నా అరటిపండ్లు తీసుకోవడం ఉత్తమం. ఈ రెండింటిలోనూ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మీ దైనందిన జీవితంలో వీటిని సరైన పద్ధతిలో చేర్చుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చు.



# ఖాళీ కడుపుతో నిమ్మరసంలో ఇది కలిపి తాగుతున్నారా?



నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్యంగా ఉండటం ఒక సవాలుగా మారింది. ఇటువంటి పరిస్థితులలో కొన్ని చిన్న చిన్న చిట్కాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాటిలో ఒకటి, పరగడుపున నిమ్మకాయ, తేనె కలిపిన నీటిని తాగడం. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రారంభించడానికి చాలామంది ఉదయాన్నే నిమ్మరసం-తేనె నీటిని ఎంచుకుంటారు. ఇది ఒక పాతకాలపు పద్ధతి అయినప్పటికీ, దీని వల్ల కలిగే అద్భుత ప్రయోజనాల వల్ల నేటికీ ప్రాచుర్యం పొందుతోంది. కానీ, సరైన పద్ధతిలో పాటించకపోతే, దీని వల్ల కలిగే లాభనష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలపడం వల్ల శరీరంలోని అదనపు కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఒక దివ్యౌషధం లాంటిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను చంపడం ద్వారా నోటి దుర్వాసన సమస్యను తగ్గిస్తుంది. నిమ్మరసం కాలేయాన్ని శు భ్రపరచడానికి సహాయపడుతుంది. మీ కాలేయాన్ని శుభ్రంగా ఉంచుకోవడానికి, ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగండి. ఆరోగ్య ప్రయోజనాలు: నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షించడమే కాకుండా, సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూస్తుంది. శరీరంలోని వ్యర్థాల, టాక్సిన్లను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. చాలా మంది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగుతారు. పరిమిత పరిమాణంలో తీసుకుంటే ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తాగడం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని జరగవచ్చునని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దానిని తీసుకునే విధానంలో కొన్ని నియమాలు పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు పరగడుపున నిమ్మరసం తాగడం వల్ల కడుపులో మంట వచ్చే అవకాశం ఉంది. వీరు అల్పాహారం చేసిన 40 నిమిషాల తర్వాత తీసుకోవడం మంచిది. భోజనానికి ముందు లేదా తిన్న వెంటనే దీనిని తాగకూడదు. అలా చేస్తే మనం తిన్న ఆహారంలోని పోషకాలను శరీరం సరిగ్గా గ్రహించలేదు. నిమ్మరసం నీరు ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. అయితే పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తూ దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## బిజినెస్

### అత్యంత కనిష్టానికి పడిపోయిన రూపాయి.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. రూపాయి విలువ అత్యంత కనిష్టానికి పతనమవడం, క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్లపై దుష్ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 160.73 పాయింట్లు (0.21 శాతం) నష్టపోయి 75,237.99 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 46.10 పాయింట్లు (0.19 శాతం) నష్టపోయి 23,643.50 వద్ద ముగిసింది. రూపాయి విలువ తగ్గడం, చమురు ధరలు పెరుగుదల, ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయం వంటివి ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగడం, హార్ముజ్ జలసంధి పూర్తి స్థాయిలో తెరుచుకోకపోవడం వంటివి కూడా ఇందుకు కారణాలు. ఈ కారణాలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా బ్యారెల్ క్రూడాయిల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు భారతీయ రూపాయి అత్యంత కనిష్ట స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి విలువ 96.05 వద్ద ట్రేడవుతోంది. అంతకుముందు ఇది 95.9575 వద్ద కొనసాగింది. రూపాయి అత్యంత తక్కువ స్థాయికి చేరుకోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. రూపాయి ఇంత తక్కువ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. ఈ రోజు 0.3 శాతం తగ్గింది. చమరు ధరల పెరుగుదల, విదేశీ ద్రవ్యం అధికం కావడం, పశ్చిమాసియాలో అస్థిరత వంటివి రూపాయి పతనానికి కారణాలు. ఇండియా చమురు దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతున్న సంగతి తెలిసిందే. అలాగే, అమెరికా వడ్డీ రేట్లు, మారక నిల్వలు తగ్గడం కూడా కారణాలుగా చెప్పుకోవచ్చు.

### మేక్‌మైట్రిప్ కొత్త అప్డేట్.. వాయిస్‌తోనే బుకింగ్!




భారతదేశంలోని ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ సంస్థ మేక్‌మైట్రిప్ తన ఏఐ బేస్డ్ ట్రావెల్ అసిస్టెంట్ 'మైరా'లో కొత్త అప్‌గ్రేడ్‌ను ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ముఖ్య ఉద్దేశ్యం.. వినియోగదారుల బుకింగ్ ప్రక్రియను పూర్తిగా సులభతరం చేసి, సెర్చింగ్ నుంచి చెల్లింపు వరకు మొత్తం ఒకే ఇంటర్‌ఫేస్‌లో పూర్తి చేయగలిగేలా చేయడం. అవసరమైతే వాయిస్ ఆధారిత విధానంలో కూడా ఈ సేవలను ఉపయోగించుకోవచ్చు. 'మైరా 2.0' ఇప్పుడు సాధారణ సెర్చ్‌లను మాత్రమే కాకుండా, చాలా అవసరాలకు ఉపయోగపడుతుంది. క్లిష్టమైన ప్రయాణ అభ్యర్థనలను కూడా అర్థం చేసుకుని పరిష్కారం చూపుతుంది. ఉదాహరణకు.. కుటుంబ ప్రయాణాల కోసం ప్రత్యేక అవసరాలు ఉన్న హోటల్స్, వృద్ధుల కోసం సౌకర్యాలు లేదా వీసా సంబంధిత సమాచారం వంటి అంశాలను ఒకే చోట అందిస్తుంది. దీంతో వినియోగదారులు అనేక వెబ్‌సైట్లను పరిశీలించాల్సిన అవసరం లేకుండా, ఒకే వేదికపై పూర్తి సమాచారం పొందగలుగుతారు. ఈ కొత్త వెర్షన్‌లో.. వాయిస్ సపోర్ట్ కూడా ఉంది. తెలుగు సహా ఎనిమిది భాషల్లో.. వాయిస్ ద్వారా సెర్చ్, ఎంపికలు, బుకింగ్ వంటివి పూర్తి చేయవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వాయిస్ వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల, ఈ ఫీచర్ మరింత ఉపయోగకరంగా ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులు తమ పాస్‌పోర్ట్ లేదా ఇతర డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేస్తే, వాటి వివరాలను ఆటోమేటిక్‌గా గుర్తించి బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. మరో ముఖ్యమైన డెవలప్మెంట్ ఏమిటంటే.. చెల్లింపు ప్రక్రియను కూడా సంభాషణలోనే పూర్తి చేయగలగడం. వినియోగదారులు సెర్చ్ చేయడం, ఎంపిక చేయడం, కన్ఫర్మ్ చేయడం,పేమెంట్ చేయడం వరకు అన్ని దశలను ఒకే ఇంటర్‌ఫేస్‌లో పూర్తి చేయవచ్చు. అదేవిధంగా, బుకింగ్ మధ్యలో కూడా వినియోగదారులు ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు, దీంతో ప్రక్రియ మధ్యలో ఆగిపోకుండా కొనసాగుతుంది.

# 2026 చివరి నాటికి.. టాటా కొత్త తరహా కార్లు!




టాటా మోటార్స్ భారత మార్కెట్లో కొత్త తరహా వాహనాలను ప్రవేశపెట్టేందుకు విస్తృత ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో ముఖ్యమైనది ఫ్లెక్స్ ఫ్యూయల్ ప్యాసింజర్ వెహికల్ లాంచ్ చేయడం. దీనిని కంపెనీ 2026 చివర్లో లేదా 2027 ప్రారంభంలో దేశీయ విఫణిలోకి ప్రవేశపెట్టనుంది. భారత ప్రభుత్వం ప్రస్తుతం పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని పెంచే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఈ20 (20% ఇథనాల్ మిశ్రమం) అమలులో ఉండగా, భవిష్యత్తులో ఈ85, చివరికి ఈ100 వరకు చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులకు అనుగుణంగా వాహన తయారీ సంస్థలు కూడా తమ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. టాటా మోటార్స్ 2023 నుంచే తమ వాహనాలను ఈ20 ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేస్తోంది. అంతే కాకుండా.. సంస్థ ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, హైడ్రోజన్ వంటి పర్యావరణహిత సాంకేతికతలపై కూడా దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలను ప్రదర్శించింది. ఇందులో ముఖ్యంగా టాటా పంచ్ ఫ్లెక్స్-ఫ్యూయల్ కాన్సెప్ట్ ఆకర్షణీయంగా నిలిచింది. టాటా పంచ్ ఫ్లెక్స్-ఫ్యూయల్ కాన్సెప్ట్ కారు 1.2 లీటర్ త్రీ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌నే ఉపయోగించినప్పటికీ, ఇంజన్, ఫ్యూయల్ ఇంజెక్షన్ సిస్టమ్, ఎగ్జాస్ట్ వ్యవస్థలో మార్పులు చేసి ఇథనాల్ మిశ్రమాలను తట్టుకునేలా రూపొందించారు. ఇది పెట్రోల్‌తో పాటు అధిక శాతం ఇథనాల్ మిశ్రమంతో కూడా సమర్థంగా పనిచేయగలదు. ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనం అంటే పెట్రోల్, ఇథనాల్ లేదా ఈ రెండింటి మిశ్రమంతో నడిచే వాహనం. ఎథనాల్ అనేది చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారయ్యే పర్యావరణహిత బయోఫ్యూయల్. ఇది సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే తక్కువ కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తుంది.

# వాహనదారులకు షాక్.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన కేంద్రం

దేశవ్యాప్తంగా వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ షాకిచ్చింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు సగటున రూ.3 పెంచుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. పెరిగిన ధరలతో దేశ రాజధాని న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.97.77, డీజిల్ రూ.90.67కి పెరిగింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్‌పై రూ.3.39, డీజిల్‌పై రూ.3.26 వరకు పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.110.89, డీజిల్ ధర రూ.98.96కి చేరింది. ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14 పెరిగింది. ఇక ముంబైలో పెట్రోల్ ధర రూ.106.68, డీజిల్ ధర రూ.95.13కి చేరింది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.10.3.67, డీజిల్ ధర రూ.95.25కి పెరిగింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా ఆయిల్ కంపెనీలపై భారం పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కానీ ప్రధాని మోదీ పొదుపు మంత్రం పాటించాలని చెప్పిన రెండు మూడు రోజుల్లోనే ఈ ధరలు పెరగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ఇంధన ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. తద్వారా నిత్యవసర వస్తువుల ధరలు, ప్రయాణచార్జీలు తదితర రంగాలపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని అంచనా



# మార్ష్ తుఫాన్ ఇన్నింగ్స్.. చెన్నైపై లక్నో ప్రతీకార విజయం..!

ప్లే ఆఫ్స్ రేసులో నిలిచిన జట్లకు పోటీలో లేని జట్లు షాక్‌లు ఇస్తున్నాయి. పంజాబ్ కింగ్స్‌కు ధర్మశాలలో ముంబై ఇండియన్స్ ఝలక్ ఇవ్వగా.. విజయంతో ముందంజ వేయాలనుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఓడించింది. ఆకాశ్ సింగ్(3-26) విజృంభణతో 187కు సీఎస్కే పరిమితమవ్వగా.. ఛేదనలో మిచెల్ మార్ష్(90) తుఫాన్ ఇన్నింగ్స్‌తో లక్నోను గెలుపు దిశగా నడిపాడు. వెంటవెంటనే మూడు వికెట్లు పడినా.. ముకుల్ చౌదరీ(13 నాటౌట్), నికోలస్ పూరన్(32 నాటౌట్)లు ప్రత్యర్థికి అవకాశమివ్వలేదు. కంబోజ్ ఓవర్లో పూరన్ నాలుగు సిక్సర్లతో లక్నో ప్రతీకార విక్టరీ సాధించగా... చెన్నై ఐదో స్థానం వద్దే ఆగిపోయింది. పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తి రేపుతున్నాయి. జోరు మీదున్న జట్లు ముందంజ వేస్తాయనుకుంటే అనూహ్యంగా కంగుతింటున్నాయి. శుక్రవారం లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో చెన్నై సూపర్ కింగ్స్ చిత్తుగా ఓడింది. విజయంతో నాలుగో స్థానానికి ఎగబాకాలనుకున్న సీఎస్కే ఆశలకు లక్నో చెక్ పెట్టింది. 188 పరుగుల ఛేదనలో లక్నో ఓపెనర్లు దంచికొట్టారు. మిచెల్ మార్ష్(90), ఇంప్యాక్ట్ సబ్ జోష్ ఇంగ్లిస్(36)లు పోటాపోటీగా ఆడారు. చెన్నై ప్రధాన పేసర్ అన్షుల్ కంబోజ్‌ను ఉతికేసిన మార్ష్ 5వ ఓవర్లో నాలుగు సిక్సర్లు, ఫోర్‌తో 28 రన్స్ పిండుకున్నాడు. మార్ష్ 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించగా పవర్ ప్లేలోనే లక్నో స్కోర్ 80 దాటింది. వీరబాదుడుతో లక్ష్యాన్ని కరిగిస్తున్న ఈ జోడీని ముకేశ్ చౌదరీ విడదీశాడు. ఇంగ్లిస్‌ను ఔట్ చేయడంతో 135 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే మార్ష్ రనౌటవ్వగా.. అబ్దుల్ సమద్(7)ను బౌల్డ్ చేసిన స్పెన్సర్ సీఎస్కే శిబిరంలో ఆశలు రేపాడు. టపటపా మూడు వికెట్లు పడంతో లక్నో స్కోర్ వేగానికి బ్రేకులు పడ్డాయి. అప్పటికే అవసరమైన పరుగులు తక్కువే కావడంతో ముకుల్ చౌదరీ(13 నాటౌట్), నికోలస్ పూరన్(32 నాటౌట్)లు దంచేశారు. కంబోజ్ వేసిన 17వ ఓవర్లో తొలి నాలుగు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపిన పూరన్ లక్నోకు 7 వికెట్ల విజయాన్ని అందించాడు.




### కార్తిక్ హాఫ్ సెంచరీ

ప్లే ఆఫ్స్ రేసులో నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోర్‌తో లక్నో సూపర్ జయింట్స్‌కు సవాల్ విసిరింది. ఆకాశ్ సింగ్(3-26) ధాటికి టాపార్డర్ విఫలమైనా కుర్రాడు కార్తిక్ శర్మ(71) మెరుపు అర్ధ శతకంతో లక్నో బౌలర్లను బెంబేలెత్తించాడు. ప్రధాన ఆటగాళ్లు ఔటైనా ఒత్తిడిలోనూ గొప్ప ఇన్నింగ్స్ ఆడిన కార్తిక్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. ఆఖర్లో శివం దూబే(32 నాటౌట్) ధనాధన్ ఆడడంతో స్కోర్ 180 దాటింది. ప్రిన్స్ యాదవ్‌ను ఉతికేస్తూ 6, 4, ,4, 6తో దూబే రెచ్చిపోగా సీఎస్కే నిర్ణీత ఓవర్లలో వికెట్ల నష్టానికి రన్స్ చేసింది.



## స్పోర్ట్స్

### పాపం అర్జున్ టెండూల్కర్.. జట్టు మారినా?



ఐపీఎల్-2026లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున అరంగేట్రం కోసం ఎదురు చూస్తున్న సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. లక్నో ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో శుక్రవారం ఏకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అర్జున్ అవకాశం? దక్కుతుందని అంతా భావించారు. కానీ లక్నో మేనెజమెంట్ మరోసారి అతడిని బెంచ్‌కే పరిమితం చేసింది. ఆకాష్ మహారాజ్ సింగ్, యయాంక్ యాదవ్ వంటి యువ పేసర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకొచ్చిన లక్నో.. అర్జున్‌ను మాత్రం పరిగణలోకి తీసుకోలేదు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్‌లో ఉన్న అర్జున్.. ఐపీఎల్ 2026 కోసం జరిగిన ట్రేడింగ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వచ్చాడు. కానీ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లో ఆడే అవకాశం దక్కలేదు. సీజన్ తుది దశకు చేరుకున్నప్పటికి అర్జున్‌కు అవకాశమివ్వకపోవడాన్ని నెటిజన్లు తప్పుపడుతున్నారు. ఈ ఏడాది సీజన్‌లో లక్నోకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కనీసం? ఆఖరి మ్యాచ్‌లలోనైనా అర్జున్‌ను ఆడిస్తారా లేదా వేచి చూడాలి. 2023లో ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన అర్జున్.. ఇప్పటివరకు కేవలం మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ముంబై జట్టులో ఉన్నప్పుడు కూడా అర్జున్ ఎక్కువగా బెంచ్‌కే పరిమితమయ్యాడు.

# మహాకాళిలో రోహిత్ సరాఫ్

బుల్లితెర ధారావాహికలతో పాటు పలు విజయవంతమైన చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఉత్తరాది యువతలో క్రేజ్ సంపాదించుకున్నారు రోహిత్ సరాఫ్. తాజాగా ఆయన డివోషనల్ ఫాంటసీ థ్రిల్లర్ 'మహాకాళి'లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పూజా కొల్లూరు దర్శకత్వంలో 'హను-మాన్'ఫేం ప్రశాంత్‌వర్మ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిర్మాణ దశలోనే ఆసక్తిని రేకెత్తిస్తున్నది. అక్షయ్‌ఖన్నా, భూమిశెట్టి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక, పౌరాణిక మూలాలతో ముడిపడిన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఇందులో రోహిత్ సరాఫ్ పాల్గొంటున్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తన సోషల్‌మీడియా ఖాతాలో ఓ పోస్టర్‌ను పంచుకున్నారు.



# రామ్ బుజ్జి మైదానంలో అడుగుపెడితే!



అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ నటిస్తున్న పానిండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పానిండియా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే విజువల్ వండర్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వెంకట సతీశ్ కిలారు నిర్మాత. ఈ నెల 18న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని ముంబయిలో ఘనంగా విడుదల చేయనున్నారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది.వీశీజఱవం ఈ నేపథ్యంలో ఇందులో 'మీర్జాపూర్'ఫేం దివ్యేందుశర్మ పోషిస్తున్న 'రామ్ బుజ్జి' పాత్రను పరిచయం చేస్తూ ఓ వీడియోను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. క్రికెట్ మైదానంలో రామ్‌బుజ్జి ఎంట్రీ ఇచ్చిన తీరు, అతని బాడీ లాంగ్వేజ్, రగ్గడ్ యాటిట్యూడ్.. ఇవన్నీ పాత్రలోని ఇంటెన్సిటీని, కథలోని ప్రాముఖ్యతను ఆవిష్కరిస్తున్నాయి. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, సంగీతం: ఏఆర్ రెహమాన్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.



# గంగానదిలో అండర్ వాటర్ సీక్వెన్స్?

అగ్ర హీరో మహేశ్‌బాబు, దిగ్దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ 'వారణాసి' చిత్రం దేశంలో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లో మొదటి స్థానంలో ఉంటుంది. ప్రస్తుతం ఈ సినిమాలోని భారీ అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ని కాశీలో చిత్రీకరిస్తున్నారు దర్శకుడు రాజమౌళి. నిజానికి ఈ సన్నివేశాలను హైదరాబాద్‌లోనే షూట్ చేయాలనుకున్నారాయన. గగన్‌పహాడ్ పరిసరాల్లో ఇందుకోసం ఓ భారీ కొలను కూడా నిర్మించారు. దీనికోసం దాదాపు 150 ట్యాంకర్ల నీళ్లు అవసరం కావడంతో జలమండలికి నిర్మాతలు లేఖ రాశారు. వేసవి కావడం చేత అంత నీరు ఇవ్వలేమంటూ ప్రభుత్వం 'వారణాసి' యూనిట్‌కి షాకిచ్చింది. దాంతో షూటింగ్‌ని కాశీకి షిఫ్ట్ చేశారు రాజమౌళి. అక్కడి గంగానదిలోనే అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సీక్వెన్స్ సినిమా హైలైట్స్‌లో ఒకటిగా నిలుస్తుందని సమాచారం.వీశీజఱవం ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ చిత్రానికి కథ: వి.విజయేంద్రప్రసాద్, ఎస్ఎస్ కాంచి, మాటలు: దేవ కట్టా, కెమెరా: పీఎస్ వినోద్, సంగీతం: ఎంఎం కీరవాణి, నిర్మాతలు: కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ, నిర్మాణం: శ్రీదుర్గా ఆర్ట్స్.



# 'పెద్ది' ప్రమోషన్లకు జాన్వీ దూరం .. ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన ప్రచారం!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ లెజెండరీ నటి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలోకి అడుగుపెట్టి మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఇప్పటివరకు భారీ కమర్షియల్ విజయాన్ని మాత్రం అందుకోలేకపోయింది. బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన జాన్వీ, ఇప్పుడు తన ఫోకస్‌ను తెలుగు సినిమాలపై ఎక్కువగా కేంద్రీకరిస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా స్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ గ్రామీణ యువతిగా కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్‌లలో ఆమె లుక్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఓ ప్రముఖ దినపత్రిక ప్రచురించిన కథనం ప్రకారం, జాన్వీ కపూర్ 'పెద్ది' ప్రమోషన్లకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుందనే ప్రచారం జరుగుతోంది. భారీ రెమ్యూనరేషన్ కారణంగానే ఆమె ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని, సినిమాలో తన పాత్రకు అంత ప్రాధాన్యత లేదనే భావనతో ప్రమోషన్లలో పాల్గొనాలనే ఆసక్తి చూపడం లేదని ఆ కథనం పేర్కొంది. అయితే ఈ వార్తలపై చిత్ర యూనిట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ ప్రచారం నిజమైతే, అది జాన్వీ కెరీర్‌పై ప్రభావం చూపే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే 'పెద్ది' వంటి భారీ పాన్ ఇండియా చిత్రంతో ఆమెకు దక్షిణాదిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా మరింత గుర్తింపు దక్కే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల్లో బలమైన మార్కెట్‌ను సంపాదించుకోవడానికి ఈ సినిమా కీలకంగా మారనుంది. ప్రస్తుతం జాన్వీ చేతిలో పెద్దగా హై-ప్రొఫైల్ ప్రాజెక్టులు లేని నేపథ్యంలో, 'పెద్ది' విజయం ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలను తెచ్చిపెట్టే అవకాశముంది. అందుకే ఈ సినిమా ప్రమోషన్లలో చురుకుగా పాల్గొనడం ఆమె కెరీర్‌కు ప్లస్ అవుతుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా రిలీజ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ హైప్ మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జాన్వీ చివరకు ప్రమోషన్లలో పాల్గొంటుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967